ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 11.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రముఖ కవి, గేయ రచయిత - అందెశ్రీ అంత్యక్రియలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్‌లో ఈరోజు ప్రభుత్వ లాంచనాలతో ముగిసాయి. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడంపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది.
2. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల జీవనోపాధిని, ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడానికి – రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని - మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.
3. మొంథా తుఫాను కారణంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఒక్కొక్కరికి తక్షణ సహాయంగా 15 వేల రూపాయల చొప్పున అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.
4. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 47.16 శాతం పోలింగ్ నమోదైంది.

-----------------------

**FUNERAL**

ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్‌లో ఈరోజు ముగిసాయి. తెలంగాణ ప్రభుత్వం ఆయనకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అంత్యక్రియల తర్వాత విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి... అందెశ్రీ పాటలు ప్రజలకు స్ఫూర్తినిచ్చాయని, అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతాన్ని

పాఠ్యాంశాల్లో చేర్చాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అందేశ్రీని - పద్మశ్రీతో సత్కరించేందుకు కృషి చేస్తామని, అందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ సహకరించాలని కోరారు. అందెశ్రీ పాటల సంకలనం 'నిప్పుల వాగు' తెలంగాణ ఉద్యమ గీతాలు అనే పుస్తకం రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఈ పుస్తకం దాదాపు 20 వేల కాపీలు రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతామని ముఖ్యమంత్రి తెలిపారు.

**MIDDAY**

-----------------------

**అందెశ్రీ**

అందెశ్రీ మరణం పట్ల  కవులు, కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాహితీ లోకానికి ఆయన లేని  లోటు తీరనిదని  హన్మకొండ జిల్లాకు చెందిన  ప్రముఖ  రచయిత అంపశయ్య నవీన్  అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాట ఉద్యమానికి గొప్ప స్ఫూర్తిని కలిగించిందని ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు.

**సౌండ్ బైట్:  అంపశయ్య నవీన్**

**పీటీసీ - వరంగల్**

--------------------------

**FISHERY**

రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల జీవనోపాధిని, ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడానికి - ప్రభుత్వం కట్టుబడి ఉందని - రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. హైదరాబాద్‌లోని HICC నోవాటెల్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు నిర్వహించిన - వరల్డ్ ఆక్వాకల్చర్ ఇండియా 2025 సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో మత్స్య రంగానికి చెందిన పాటను విడుదల చేశారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా ఆయన సందర్శించి ప్రతినిధులతో సంభాషించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి....

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్య శాఖ అభివృద్ధి కోసం, మొదటి క్యాబినెట్ సమావేశంలోనే 123 కోట్ల రూపాయలు కేటాయించిందని, మత్స్యకారులకు ఒక కోటి 40 లక్షల రూపాయల బీమా ప్రయోజనాలను అందించిందని చెప్పారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేప విత్తనాల ఉత్పత్తి కేంద్రాలను స్థాపించడానికి చర్యలు తీసుకుంటామని కూడా మంత్రి తెలిపారు.

**PN**

-----------------------------------

**FUND**

మొంథా తుఫాను కారణంగా సంభవించిన భారీ వర్షాల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఒక్కొక్కరికి తక్షణ సహాయంగా 15 వేల రూపాయల చొప్పున అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు సమర్పించిన నివేదికల ఆధారంగా, 15 జిల్లాల్లో 8 వేల 662 ఇళ్లు దెబ్బతిన్నాయని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణ ఆర్థిక సహాయంగా 12 కోట్ల 99 లక్షల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారు. పంట నష్టం, ఆస్తి నష్టాన్ని ప్రత్యేకంగా అంచనా వేస్తారని, నివేదికల ఆధారంగా అదనపు సహాయ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

**PN**

------------------------------

**ACCIDENT**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి సమీపంలో హైదరాబాద్-విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఈరోజు తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు మంటల్లో చిక్కుకుంది. అయితే ఈ ప్రమాదం నుంచి ప్రయాణికులందరూ సురక్షితంగా తప్పించుకున్నారు. ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుండి కందుకూరుకు 29 మంది ప్రయాణికులతో వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. బస్సు పిట్టంపల్లి చేరుకున్న కొద్దిసేపటికే మంటలు కనిపించడంతో, డ్రైవర్ వేగంగా స్పందించి, బస్సును రోడ్డు పక్కన ఆపి

ప్రయాణికులను అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**PTC/NLG**

-----------------------------

**బడిబాట కార్యక్రమం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో బడిబాట కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు ఈ రోజు ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో క్యూలో నిల్చోని కలిసి భోజనం చేశారు. టాయిలెట్స్, నీటి సమస్యలు తెలిసిన వెంటనే కొత్త టాయిలెట్స్ నిర్మాణం నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. స్కూల్ భద్రత కోసం ప్రతిరోజు పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

--------------------------

**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా కేంద్ర యువజన విభాగం మైభారత్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ఐక్యతా పాదయాత్రను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జెండా ఊపి ప్రారంభించారు.

**PTC - Mulugu**

----------------------------

**ELECTION**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ ఈ ఉదయం 7 గంటలకు చురుగ్గా ప్రారంభమై కొద్దిసేపటి క్రితం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. జనసాంద్రత ఎక్కువగా ఉన్న యెల్లారెడ్డిగూడలో, ప్రజలుతమ ఓటు హక్కును

వినియోగించుకోవడానికి వేచి ఉన్నారు. యెల్లారెడ్డిగూడలోని పడాల రామారెడ్డి లా కాలేజీలో ఉదయం ఆరున్నర గంటల నుంచే ప్రజలు అక్కడికి చేరుకోవడం ప్రారంభించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు BRS అభ్యర్థి మాగంటి సునీత, యెల్లారెడ్డిగూడలోని శ్రీ కృష్ణదేవరాయ నగర్ వెల్ఫేర్ సెంటర్‌లోని పోలింగ్ స్టేషన్‌లో తన కుటుంబంతో కలిసి ఓటు వేశారు. ఆమె భర్త, BRS సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ స్థానం ఖాళీ అయింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ హైదరాబాద్‌లోని శ్రీ పోచమ్మ ఆలయంలో ప్రార్ధనలు చేసి, యూసుఫ్‌గూడ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. బిజెపి అభ్యర్థి ఎల్ దీపక్ రెడ్డి శ్రీనగర్ కాలనీ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. కాగా పోలింగ్ సజావుగా జరుగుతోందని, 11 చోట్ల ఈవీఎంలలో చిన్న చిన్న లోపాలు ఏర్పడితే, వాటిని వెంటనే సరిదిద్దామని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ ల మధ్య నెలకొంది.

**PN**

-----------------------------

**అగ్నివీర్**

హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీలో ఈరోజు నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల అభ్యర్థులకు పోటీలు, మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నారు. నిన్న ఆదిలాబాద్, వనపర్తి జిల్లాలకు చెందిన 624 మంది ఫిజికల్ టెస్టులకు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీలో పని చేయడం దేశానికి గర్వకారణమని చెబుతున్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన శ్రీరామ్ ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్.. శ్రీరామ్**

**పీటీసీ - వరంగల్**

------------------------------

**COLD WAVE**

గత 24 గంటల్లో తెలంగాణలోని హనుమకొండ, మెదక్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు వీచాయి. ఆదిలాబాద్‌లో నిన్న రాత్రి అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 11.2 డిగ్రీల సెల్సియస్ నమోదైందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. గత 24 గంటల్లో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

**PN**

-----------------------------------



**ELECTION:** Polling began on a brisk for the Jubilee Hills byelection in Telangana this morning at 7 a.m. The voter turnout was 40.2% till 3 p.m. In the densely populated Yellareddyguda, citizens queued and waited for their turns to cast their ballots. At the Padala Rama Reddy Law College in Yellareddyguda people began reaching the spot from 6.30 a.m. onwards. BRS candidate for Jubilee Hills by-elections, Maganti Sunitha, voted alongside her family at the polling station in Sri Krishnadevaraya Nagar Welfare Centre, Yellareddyguda. The seat became vacant after the passing of her husband and sitting BRS MLA Maganti Gopinath. Congress candidate for Jubilee Hills Assembly by-elections, Naveen Yadav offered prayers at Sri Pochamma Temple in Hyderabad before casting vote Yusufguda polling booth. BJP candidate L Deepak Reddy cast his vote at Srinagar colony polling booth. According to District Election Oficer (DEO) and GHMC Commissioner RV Karnan, the polling is underway and overall polling is going smoothly without any incidents except minor glitches in EVMs reported at 11 places but rectified immediately. A total of 58 candidates are in the fray including

but the main contest is between the ruling Congress party (backed by AIMIM) and BRS. PN 17

**FUNERAL:** The funeral procession of prominent poet and lyricist, Andesri, was held in Ghatkesar in Medchal Malkajigiri district today. Telangana government accorded a State funeral to him. Jaya Jayahe Telangana part of curriculum Chief Minister Revanth Reddy along with several Ministers participated in the procession and were among the pallbearers. The Chief Minister said Andesri's songs inspired people and that a decision would be taken by the Cabinet to include 'Jaya Jayahe Telangana' — Telangana State song written by Andesri — in the curriculum. Addressing press after the funeral, Reddy said that efforts would be made to honour the poet with Padma Shri. He has requested Union Ministers G Kishan Reddy and Bandi Sanjay Kumar, to cooperate in getting the honour. The book 'Nippula Vagu' - Telangana Movement Songs, a collection of Andesri's songs, is a guide to people working for resolution of State issues. Around 20,000 copies of the book would be made available in all libraries in the State, the Chief Minister said. MIDDAY 13



**FISHERY:** State Fisheries Minister Vakiti Srihari today said that State government is committed to improving the livelihoods and economic prospects of fishermen across the State. He was speaking after inaugurating the World Aquaculture India 2025 conference, organised by the National Fisheries Development Board (NFDB) at HICC Novotel in Hyderabad. On this occasion, a song dedicated to the fisheries sector was released in the presence of the Minister. He also visited the stalls set up at the venue and interacted with delegates. The conference will focus on fisheries development and the economic upliftment of fisher communities. Addressing the gathering, Srihari said that after taking charge,

the government strengthened the department and allocated 123 crore rupees in the first cabinet meeting for fisheries development. He also noted that the State has provided insurance benefits worth 1.40 crore rupees to fishermen. Srihari said steps will be taken to establish large-scale fish seed production centres in the State.PN13

**COLD WAVE:** Cold wave conditions prevailed in isolated pockets of Hanumakonda and Medak districts in Telangana during the last 24 hours. The Meteorological Centre said today in its daily weather report that Adilabad recorded the lowest minimum temperature of 11.2 degrees Celsius on the yesterday night. Minimum temperatures are likely to remain below normal by 2 to 3 degrees Celsius at isolated places across State over next couple of days. Light rain was reported at one or two places during the last 24 hours, the Met Centre added.PN 7

**FUND:** The Telangana government has sanctioned immediate relief to families whose houses were damaged in heavy rains triggered by Cyclone Montha. Orders have been issued to provide 15,000 rupees each to affected households. In a statement today, Special Chief Secretary (Revenue) Arvind Kumar said based on reports submitted by district Collectors, 8,662 houses suffered damage across 15 districts. A total of 12.99 crore rupees has now been released as immediate financial assistance. The amount will be credited directly to the bank accounts of the affected families. Official said further assessment of crop loss and property damage is underway, and additional support measures will follow based on the reports received. PN 9



**ACCIDENT:** A major accident was averted in the early hours of today after a private travel bus caught fire on the Hyderabad–Vijayawada National Highway (NH-65) near Pittampalli in Chityal mandal of Nalgonda district. All passengers on board managed to escape safely. A private travels bus, was carrying about 29

passengers from Hyderabad to Kandukur when incident occurred. According to police, flames were noticed shortly after vehicle reached Pittampalli. The driver acted swiftly, pulling the bus over to roadside and alerting the passengers. Firefighters rushed to the spot upon receiving information and doused the flames. A case has been registered, police added.PTC/NLG 9

**BETTING:** Actors Prakash Raj and Vijay Deverakonda have been summoned by the Telangana Crime Investigation Department (CID) to appear for questioning in connection with an ongoing probe into online betting applications. According to officials, both actors were directed to appear before the CID today. A senior CID official confirmed that the summons relate to a separate case currently under investigation by the agency. The development follows a series of arrests made by the Special Investigation Team (SIT) of Telangana, in coordination with the CID, during raids conducted across six locations in Rajasthan, Gujarat, and Punjab. The joint operation led to the arrest of eight organisers and the seizure of crucial digital evidence linked to the betting network. PN 10

**MOULANA AZAD:** Today is Abul Kalam Azad's birth anniversary and is being celebrated as National Education Day and also Minority Welfare Day. Chief Minister Revanth Reddy paid tributes to eminent freedom fighter and India's first education minister Maulana Abul Kalam Azad, on his birth anniversary. Chief Minister extolled Maulana Abul Kalam Azad for laying a strong foundation for the country's education sector as the first education minister. At a function on National Education Day celebrations at Ravindra Bharathi State Minority Minister Mohammed Azharuddin was the chief guest. The minister reiterated his Government’s commitment to upliftment and holistic development of minorities. On the occasion, the Moulana Abul Kalam Azad National Award, Makhdoom Award, and Lifetime Achievement Awards were presented to several personalities for their contribution to education and community welfare. PN 12

**WOMEN'S T20:** The first edition of the Women's T20 World Cup for the Blind got underway in New Delhi. Six teams - India, Sri Lanka, the USA, Nepal, Australia, and Pakistan - are participating in the tournament. The opening match will be played between India and Sri Lanka. Jointly hosted by India and Sri Lanka, the competition began today, with the final scheduled to be played in Colombo, Sri Lanka on November 23rd. NSD 6

**HEADLINES**

1. The final rites of prominent poet and lyricist, Andesri, was held in Ghatkesar in Medchal Malkajigiri district will full State honors today. Cabinet to take a decision on 'Jaya Jayahe Telangana' —State song to include in curriculum.
2. State Fisheries Minister Vakiti Srihari says State government is committed to improve livelihoods and economic prospects of fishermen across the State.
3. State government sanctions 15,000 rupees each to affected households as immediate relief to families whose houses were damaged in heavy rains triggered by Cyclone Montha.
4. Polling for the Jubilee Hills by-election passed off peacefully The voter turnout was ____ till ____.

**ORDER**

FUNERAL- FISHERY – FUND – MAULANA AZAD -

**BREAK**

ACCDIENT – BETTING – ELECTION – COLD WAVE – WOMEN'S T20 – OTHER ITEMS IF ANY….